ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 12.04.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గత పది ఏళ్లలో భూమికి సంబంధించిన లావాదేవీల సమస్యలు పరిష్కరించే భూభారతి ఆర్వోఆర్ పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు ప్రారంభిస్తారు.
2. వేసవి తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రులలో తాగు నీటి సౌకర్యం మొదలైన ఏర్పాట్లు చేయాలనీ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు.
3. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట SLBC టన్నెల్ ప్రమాద సంఘటనకు ఈరోజుతో 50వ రోజుకు చేరుకుంది. మరో ఆరుగురి కోసం సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.
4. యానిమేషన్ లాంటి రంగాల్లో యువ ప్రతిభను గుర్తించేందుకు భారత మీడియా, ఎంటర్టైన్‌మెంట్ అసోసియేషన్ (MEAI) చేపట్టిన WAVES Anime, Manga Contest హైదరాబాద్ లో జరుగుతోంది.

---------------------

**BHUBHARATI:** గత పది ఏళ్లలో భూమికి సంబంధించిన లావాదేవీల సమస్యలు పరిష్కరించే భూభారతి ఆర్వోఆర్ పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సోమవారం నాడు ప్రారంభిస్తారు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రడ్డి విలేకరులకు ఈ విషయం తెలియజేస్తూ తెలంగాణ భూభారతి రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టం ద్వారా ప్రజలకు సమగ్రమైన సమర్థవంతమైన రెవెన్యూ సేవలు అందిస్తారని చెప్పారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవసరమైన నిబంధనలు ప్రక్రియలను రూపొందించకుండానే ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని దీనివల్ల భూమి లావాదేవీలలో అనేక సమస్యలు ఉన్నాయని ఆయన అన్నారు భూ భారతి పోర్టల్ ద్వారా ఎప్పటినుండో ఉన్న వివాదాలను పరిష్కరించే వీలు కలుగుతుందని రెవెన్యూ శాఖ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు.

**DESK**

-----------------------

**SLBC:** నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట SLBC టన్నెల్ ప్రమాద సంఘటనకు ఈరోజుతో 50వ రోజుకు చేరుకుంది. ఫిబ్రవరి 22న టన్నెల్ కుంగడంతో 8 మంది కార్మికులు చిక్కుకుపోగా ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ఆరుగురి కోసం వందలాది మంది NDRD, SDF, ఆర్మీ, సింగరేణి, తదితర బృందాల సభ్యులు నిరంతరం సహాయక చర్యలు కొనసాగిస్తూనే ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సందర్శించి పనులను పర్యవేక్షించారు. ఇక నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, తాజాగా ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి ఆధ్వర్యంలో ప్రతిరోజు రెస్క్యూ చేపడుతున్నారు. కన్వేయర్ బెల్ట్, ట్రాక్ పునరుద్ధరణ చేపట్టారు. బురద, మట్టిని, ఊటనీటిని వెలికితీస్తూ, TBM శిథిలాలను

తొలగిస్తున్నారు. ఈ వారంలో రెస్క్యూ కీలక దశకు తీసుకెళ్లనున్నారు. అనంతరం SLBC పనులను తిరిగి ప్రారంభించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది.

**PTC/NK**

-------------------------

**WARANGAL:** మంత్రి కొండా సురేఖ ఈరోజు వరంగల్ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. సన్న బియ్యం పథకం అమలు తీరుపై లబ్ధిదారులతో మాట్లాడారు. షేక్ పురాలో బల్దియా ఆధ్వర్యంలో 22 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో నిర్మించే అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. భగత్ సింగ్ నగర్ లో 33 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, పైప్ లైన్ నిర్మాణ పనులకు మంత్రి నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తదితరులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కొండ సురేఖ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ తర్వాత వరంగల్ పైనే ముఖ్యమంత్రి దృష్టి సారించినట్టు తెలిపారు.

**PTC**

----------------------

**HARISH:** సిద్దిపేట జిల్లాలో అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారు నంగనూరు మండలంలోని రాజగోపాలపేటలో వర్షాల కారణంగా వంశమైన పంటలను పరిశీలించిన అనంతరం హరీష్ రావు రైతు భరోసా రైతు భీమా ఇతర ప్రయోజనాలను కౌలు రైతులకు కూడా సమానంగా ఇస్తామంటూ వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర

తర్వాత కూడా ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆయన విమర్శించారు. బడేపల్లి వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలని వానాకాలం సీజన్కు విత్తనాలు పంపిణీ జరగాలని చెప్పారు నంగనూరు మండలంలో రైతులు అకాల వర్షాల కారణంగా అతి తీవ్రంగా నష్టపోయారని 11 గ్రామాల్లో ఐదు వేల ఎకరాల విస్తీర్ణంలో పంట నష్టం జరిగిందని హరీష్ రావు చెప్పారు.

**PTC**

-----------------------

**UPI**: Unified Payment Interface-UPI లావాదేవలకు ఈ రోజు పాక్షికంగా అంతరాయం కలిగిందని National Payments Corporation of India (NPCI) తెలియచేసింది. సాంకేతిక పరమైన సమస్యల కారణంగా కొన్ని లావాదేవీలు పూర్తి కాలేదని, డిజిటల్ లావాదేవీలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని NPCI చెప్పింది.

**NSD**

----------------------

**SANGAREDDY:** వేసవి తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ దవాఖాన్లలో తాగు నీటి సౌకర్యం, అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు, వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఉన్నతాధికారులతో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు, వారి అటెండెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి తాగు నీరు, మౌలిక సదుపాయాలు

అందుబాటులోఉంచాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. హాస్పిటల్ ఆవరణలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**PTC**

---------------------

**NALGONDA:** నల్గొండ జిల్లాను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇక్కడి వాతావరణం, నీటి వసతులు, నూతన పంటల సాగు ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని నల్గొండ ను వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు... నల్గొండ జిల్లా త్రిపురారం మండలం, కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఫాక్స్ నట్ మఖాన ప్రయోగాత్మక సాగును కలెక్టర్ ప్రారంభించారు. బీహార్ రాష్ట్రంలో మాదిరి గానే ఇక్కడ కూడా ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ మఖాన పంటలో భాగంగా 60 శాతం పంట దిగుబడి వచ్చినా ఇక్కడే మఖాన ప్రాసెసింగ్ యూనిట్ ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు..

**PTC**

---------------------

**MEDAK:** మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలో పర్వతాపూర్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అడవిలో పని జరిగే చోటుకి కాలినడకన వెళ్లి ఉపాధి పనులు పరిశీలించి కూలీలతో కలెక్టర్ మాట్లాడారు. రైతులకు ఉపయోగ పడేలా పాం పండ్,పంట పొలాలకు రహదారులు,రైతుల ఆర్థిక బలోపేతానికి పెరటి కోళ్ల షెడ్ లు గేదెల షెడ్ లు వేసుకోవాలని ప్రతి గ్రామంలో 100 మందికి తగ్గకుండా ఉపాధి పనులకు వెళ్లాలని ఆయన చెప్పారు.

---------- బైట్ కలెక్టర్ -----------

**PTC**

----------------------

**WAVES:**
యానిమేషన్ లాంటి రంగాల్లో యువ ప్రతిభను గుర్తించేందుకు భారత మీడియా, ఎంటర్టైన్మెంట్ అసోసియేషన్ (MEAI) చేపట్టిన WAVES Anime, Manga Contest హైదరాబాద్ లో జరుగుతోంది. యానిమేటెడ్, మంగా, వెబ్టూన్స్, కాస్ప్లే లాంటి రంగాల్లో జాతీయ స్థాయిలో మొదటిసారిగా 11 నగరాల్లో MEAI ఈ పోటీలు నిర్వహిస్తోంది. తెలంగాణ VFX, యానిమేషన్, గేమింగ్ అసోసియేషన్ (TVAGA) సంయుక్తంగా ఈ పోటీని నిర్వహిస్తున్నామని, వందలాదిమంది అనిమేషన్ ఆర్టిస్టు, గేమింగ్ సంస్థలు ఈ పోటీలో పాల్గొంటున్నట్లు MEAI కార్యదర్శి అంకుర్ భాసిన్ తెలియజేశారు. ప్రపంచ వేదికపై భారత యువజనుల ప్రతిభ ప్రదర్శించేందుకు ఈ పోటీ మంచి వేదిక అని మాజీ ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య చెప్పారు.

-------- బైట్ బీపీ ఆచార్య ---------

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ KNOWLEDGE శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ...

---------- బైట్- శ్రీకాంత్ సిన్హా -----------

**MSL**

----------------------------

**NAGARKURNOOL:** నాగర్ కర్నూల్ లో JNTU ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం ఈ రోజు JNTU ఉప కులపతి డాక్టర్ తనీష్ కుమార్ రెడ్డితో నాగర్

కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ విద్యా సంవత్సరంలో కళాశాల ఏర్పాటుకు గల అవకాశాల గురించి ఉపకులపతితో ఆయన చర్చించారు.

**PTC**

---------------------

**WEATHER:** రానున్న 72 గంటల్లో తెలంగాణలో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయి ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తన రోజువారీ నివేదికలో తెలియచేసింది. రానున్న ఐదు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు పడతాయి రానున్న మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు మూడు డిగ్రీల మేరకు క్రమంగా పెరగవచ్చు గత 24 గంటల్లో తెలంగాణలో ఒకటి రెండు చోట్ల వర్షం కురుస్తుంది అత్యధికంగా ఆదిలాబాద్ లో 41.8° సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది.

**PN**

--------------------------

**HANUMAN:** హనుమాన్ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఈ రోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ తెల్లవారుఝాము నుంచే భక్తులు ఆంజనేయస్వామి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కాగా హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాల్లో పలు ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య హనుమాన్ జయంతి శోభాయాత్రలు జరుగుతున్నాయి. శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగర కమీషనర్ సి వీ ఆనంద్ గౌలిగూడ రామాలయం సందర్శించారు. కాషాయ పతాకాలు ధరించిన వేలాది మంది ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

**DESK**

----------------------

**GOVERNOR:** నిజమైన లీడర్ లక్షణాలను విద్యార్థులు అలవర్చుకోవాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు పిలుపునిచ్చారు. లీడర్ అంటే Learning, Ethical Integrity, Adaptability, Determination, Empathy, and Responsibility. అని ఆయన హైదరాబాద్ శివార్లలో ఉన్న తూప్రాన్ పేటలో ఒక కళాశాల స్నాతకోత్సవంలో మాట్లాడుతూ చెప్పారు. నీతిమంతమైన నాయకత్వం నిరంతరాయంగా అభ్యాసం బాధ్యతయుతమైన పారిశ్రామిక నైపుణ్యాలు అవసరమని ఆయన అన్నారు.

**PTC**

**---------------------**



**<u>TS-Tree Man</u>**: Padma Shri Ramaiah, popularly known as the Tree Man of Telangana, passed away this morning in his native village in Reddy Palli, in Khammam district. He suffered a heart attack and was rushed to the Khammam Government Hospital, where he died while receiving treatment. He had been unwell for some time. Ramaiah was honoured with the Padma Shri in 2017 for his exceptional contribution to environmental protection. He planted over one crore saplings during his lifetime and was deeply committed to raising awareness about the importance of trees. Recently, the Telangana government included his life story in the Class 6 curriculum to inspire young students. Prime Minister Narendra Modi, Governor Jishnu Dev Varma, Chief Minister Revanth Reddy, Union Ministers G. Kishan Reddy, Sanjay Kumar, Deputy Chief Minister Bhatti

Vikramarka, former minister T. Harish Rao, and leaders across party lines offered condolences. MSL--12

**IPL CRICKET**: In the IPL T20 cricket, Lucknow Super Giants is clashing with Gujarat Titans at the Ekana Stadium in Lucknow today. Gujarat currently tops the points table with four wins from five matches, while Lucknow has lost just two out of their five games so far. In the second match of the day, Punjab Kings will face Sunrisers Hyderabad at the Rajiv Gandhi International Cricket Stadium in Hyderabad. The match is scheduled to begin at 7:30 PM. Hyderabad has managed to win only one match this season and is currently at the bottom of the table, while Punjab Kings sit in fifth place with six points. He was adjudged Player of the Match for his all-round performance. NSD--9

**IMD-WEATHER**: Thunderstorm accompanied with lightning and gusty winds is likely to occur at isolated places in Telangana during the next 72 hours. Meteorological Centre said in its daily weather report today that light to moderate rain or thundershowers is likely to occur at isolated places in State during the next five days. Maximum temperatures are likely to gradually rise by 2-3 degrees celsius in tate during next three days. Rain occurred at one or two places in Telangana during last 24 hours. The highest maximum temperature of 41.8 degree celsius was recorded at Adilabad in the State yesterday the report added. PN—8

---29



**GOVERNOR**: Telangana Governor Jishnu Dev Varma today called upon students to imbibe the qualities of a true LEADER — Learning, Ethical Integrity, Adaptability, Determination, Empathy, and Responsibility. Delivering convocation address of a Business School in Toopranpet on the outskirts of Hyderabad, Jishnu

Dev emphasized on ethical leadership, continuous learning, and responsible entrepreneurship. On the occasion, the Governor felicitated students who stood toppers and gave away Gold Medals and Certificates. Iran Consul General Mahdi Shahrokhi was a Guest of Honour. PTC YADADRI---8

**BHU BHARATI**: Chief Minister Revanth Reddy will launch the much-anticipated Bhu Bharathi portal (Record of Rights) on Monday that will lead to the solving the problems related to land transactions over the last 10 years. Revenue Minister Ponguleti Srinivas Reddy said that Telangana Bhu Bharati (Record of Rights) Act would ensure that people were given efficient and comprehensive revenue services. He said that the previous BRS government had enacted the RoR Act without framing necessary rules and procedures that led to complications in land transactions. He said the Bhu Bharati portal would resolve age old disputes and the department was taking steps to deliver better services to the people. DESK---9

**HARISH**: Former Minister T Harish Rao demanded the State Government to extend input subsidy to tenant farmers, whose crops were damaged due to unseasonal rains and hailstorms in Siddipet district. Speaking to news reporters today after examining the crops damaged due to rains at Rajagopalpet in Nanganur mandal, Harish Rao said that the Congress came to power assuring to provide Rythu Bharosa, Rythu Bheema and several other benefits to tenant farmers on par with the farmers. However, he critisized Congress government for failing to keep any of these promises even one and half year after they came to power. He also demanded the government to distribute free seeds to farmers, whose crops were damaged due to hail storms this year, for the coming Vanakalam season. He said that the farmers in Nanganur mandal were worst affected with unseasonal rains as crops on more than 5,000 acres were damaged in 11 villages. PTC—12-58

-

**UPI**: National Payments Corporation of India (NPCI) has said that Unified Payment Interface-UPI transactions are being declined partially due to some intermittent technical issues. In a social media post, NPCI said that they are working to resolve the issues to ensure smooth digital transactions. NSD--4

**PROCESSION**: The Veer Hanuman Jayanthi procession commenced from the Ram Mandir Gowliguda this morning traversed through different areas of the city to head for Hanuman temple at Tadban in Secunderabad. Hyderabad Police Commissioner, C V Anand along with the officials of the city Police visited Ram Mandir at Gowliguda and other places on the procession route and inspected the security arrangements. Thousands of people carrying saffron flags participate in the procession. The main procession passed through Koti, Sultan Bazaar, Ram Kote cross roads and Musheerabad. The procession reached Tadban Hanuman temple this evening. The police elaborate security arrangements deploying as many as 17,000 personnel for the successful conduct of the yatra. DESK--10

**SLBC**: The rescue operations to trace six more bodies trapped in SLBC tunnel accident at Domalpenta in Nagarkurnool district reached 50th day today. The SLBC tunnel partially collapsed while drilling tunnel on 22nd February, 2025. The Rescue team so far recovered two bodies from the accident site. Debris removal including shifting of pieces of the tunnel boring machine (TBM) from the tunnel is going on round-the-clock, as part of the efforts to trace the bodies of remaining six persons trapped under the debris about 14 km inside the tunnel from February 22. According to the Special Officer appointed to supervise the rescue operation and coordinate with the multi-agency rescue teams, the rescue operation is going on at a brisk pace. PTC Nagarkurnool---10

-

**WAVES:** Nearly hundred artist and organisations have participated in WAVES Anime and Manga Contest, (WAM) this evening at the Telangana Academy for Skill and Knowledge (TASK) held in Hyderabad. The Media & Entertainment Association of India (MEAI) along with Telangana VFX Animation and Gaming Association (TVAGA) organized the contest as part of its 11-cities event as part of the upcoming event World Audio Visual Entertainment Summit (WAVES), to be held from 1st of next month in Mumbai. The contest is the first of its kind in the country is aimed at promoting young talent and nurture homegrown talent. MEAI secretary Ankur Bhasin informed that the competition is a movement to recognize the next generation of anime and manga creators in India. Susheel Bhasit, Chairman of the MEAI said the winners in the competition will be sent for WAVES event. Senior retired IAS office BP Acharya said WAVES will help the country to project the country's potential in the emerging sectors like animation on the world platform. **( S/B BP Acharya)** Speaking on the occasion, CEO Telangana Academy of Skill and Knowledge Srikant Sinha said people should see animation and other related sectors as good careers and WAM like events will help encouraging the youngsters to take these actors as their careers. (**BYTE**) MSL --17

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy will launch much-anticipated Bhu Bharathi portal (Record of Rights) on Monday.
2. The rescue operations to trace six more bodies trapped in SLBC tunnel accident at Domalpenta in Nagarkurnool district reach 50th day.
3. WAVES Anime and Manga Contest held in Hyderabad this evening.

4. Thunderstorm accompanied with lightning and gusty winds is likely to occur at isolated places in Telangana during the next 72 hours.

**ORDER:-**

-BHU BHARATI – SLBC-WAVES-HARISH RAO----BREAK—TS TREE MAN-UPI -GOVERNOR-WEATHER-IPL- PROCESSION– OTHER ITEMS IF ANY…..